**శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ అనుమతులు రద్దు చేయాలి**





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


**కాకతీయ ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ**
**వినియోగదారుల హక్కుల దినోత్సవం..**





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 79 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 17 మార్చి 2026


## ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

- గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- అర గంట ముందుగానే లోపలికి అనుమతి
- క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్



**అమరావతి, 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు

మిగతా2లో...

## మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- బిఎసి సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు.



మిగతా2లో...

## ఒక మనిషి త్యాగం.. ఒక జాతి గౌరవం

**నివాళి అర్పించిన మంత్రి లోకేశ్**



**అమరావతి, 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా2లో...

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

- ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా





**హైదరాబాద్,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్

మిగతా2లో...

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం అమరజీవి పొట్టి శ్రీరాములు

**- నివాళి అర్పించిన డిప్యూటి సిఎం పవన్**



**అమరావతి,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో

మిగతా2లో...

## సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్‌పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు






## ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

**- గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి**

**హైదరాబాద్,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళు లర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు

మిగతా2లో...

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

- లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు



**హైదరాబాద్,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. సీఎం , మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను నేతలు స్మరించుకు న్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబిం బించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

## యుద్ధం ఆగదు.. కాల్పులు విరమించం

- అది అమెరికా కోరిక
- శత్రువు మళ్లీ యుద్ధం మాట ఎత్తకూడదు
- అదే మా లక్ష్యం
- టెహ్రాన్ హెచ్చరిక
- ధ్యప్రాచ్యంలో మళ్లీ మంటలు.. ఆగని యుద్ధం
- చిన్నారుల మరణాలపై ఇరాన్ ఆగ్రహం
- ప్రపంచం ఆందోళన



**అమెరికా, 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా ఇజ్రాయెల్ దళాలు ఇరాన్ అంతటా దాడులను ముమ్మరం చేశాయి, టెహ్రాన్, హమ దాన్ , ఇస్ఫహాన్ వంటి నగరాలపై దాడి చేశా యి, ఇక ఇరాన్ ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసు కుని ఎదురు దాడి కొనసాగుతుండగా, అనేక ఇజ్రాయెల్ నగరాల్లో నష్టం వాటిల్లినట్లు సమా చారం. ఇంతలో, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి, కాల్పుల విరమణ

మిగతా2లో...

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం



PCW తెలుగు దినపత్రిక



# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

**హైదరాబాద్,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగా ణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావే శమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాల న్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతు న్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

# యుద్ధం ఆగదు.. కాల్పులు విరమించం

(మొదటి పేజీ తరువాయి)

చర్చలు ఇరాన్ కోరుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనను ఇరాన్ విదేశాంగ మంత్రి తోసిపుచ్చారు, తక్షణ ఉద్రిక్తతను తగ్గించే అవకాశం లేదని ఇరాన్ ఆలోచనను సూచిస్తోంది.అదే సమయంలో, ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్‌పై కొత్త దాడులను ప్రారంభించింది, సరిహద్దులో ట్యాంకులు దళాలను మోహరించింది. లెబనాన్‌లో మరణాల సంఖ్య 850కి పెరిగింది, వీరిలో 100 మందికి పైగా చిన్నారులు ఉన్నారు. పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, ప్రపంచ మార్కెట్లకు భరోసా ఇచ్చే ప్రయత్నంగా కనిపించే విధంగా, ఇరాన్‌తో యుద్ధం "రాబోయే కొన్ని వారాల్లో" ముగియాలని తాను ఆశిస్తున్నట్లు అమెరికా ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్ అన్నారు.ఈ ప్రాంతం అంతటా వివాదం కూడా విస్తరించింది. యుఎస్ దౌత్య మిషన్ ఉన్న బాగ్దాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని రాకెట్లు డ్రోన్లు లక్ష్యంగా చేసుకున్నాయి -- బహ్రెయిన్, కువైట్, ఖతార్ సౌదీ అరేబియా డ్రోన్లు క్షిపణులను అడ్డగించాయని నివేదించాయి. పొరుగు దేశాలు తమ పౌరులపై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ ఆరోపించింది. అమెరికా దళాలకు ఆతిథ్యం ఇస్తున్న కొన్ని పొరుగు దేశాలు ఇరాన్‌పై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఆరోపించారు.ఇజ్రాయెల్ యునైటెడ్ స్టేట్స్ నిర్వహించిన ఉమ్మడి దాడుల్లో 200 మందికి పైగా పిల్లలతో సహా వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని అరాఘ్చి అన్నారు.కొన్ని పొరుగు దేశాలు తమ భూభాగాన్ని దాడులకు ఉపయోగించుకోవడానికి అనుమతించడం ద్వారా ఇరానియన్ల హత్యను కూడా ప్రోత్సహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ దేశాల వైఖరులను వెంటనే స్పష్టం చేయాలి" అని ఆయన జోడించారు. యుద్ధం ముగియాలి కాబట్టి శత్రువులు మళ్లీ అలాంటి దాడులకు ప్రయత్నించకూడదు, ప్రస్తుత సంఘర్షణ భవిష్యత్తులో తన ప్రత్యర్థులు ఇలాంటి దాడులకు ప్రయత్నించకుండా నిరోధించే విధంగా ముగియాలని అన్నారు.విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మాట్లాడుతూ, కాల్పుల విరమణకు వ్యతిరేకంగా టెహ్రాన్ వైఖరి అంటే అది యుద్ధాన్ని కోరుకుంటున్నట్లు కాదు, కానీ వివాదం నిర్ణయాత్మకంగా ముగియాలని అన్నారు. "మేము కాల్పుల విరమణ కోరుకోవడం లేదని చెప్పడానికి కారణం మనం యుద్ధాన్ని కోరుకుంటున్నాం కాబట్టి కాదు, ఈసారి ఈ యుద్ధం మన శత్రువులు ఈ దాడులను పునరావృతం చేయాలని ఎప్పుడూ అనుకోని విధంగా ముగియాలి" అని అరఘ్చి అన్నారు.ఇరాన్ కొత్త సుప్రీం నాయకుడు మోజ్తాబా ఖమేనీ తన దివంగత తండ్రి నియమించిన అధికారులు కొత్త నియామకాలు అవసరం లేకుండా తమ పదవుల్లోనే ఉండాలని ఆదేశిస్తూ లిఖితపూర్వక ఉత్తర్వు జారీ చేశారు.నాయకత్వ మార్పు తర్వాత కొంతమంది అధికారులు వారి స్థితి గురించి వివరణ కోరిన తర్వాత ఈ ఉత్తర్వు వచ్చింది. "అమరవీరుడు నేరుగా నియమించిన సంస్థల కొంతమంది మేనేజర్లు అధికారుల నుండి విచారణల తరువాత, వారిలో ఎవరికీ ప్రస్తుతానికి నియామకాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం లేదని నేను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను" అని సోమవారం విడుదల చేసిన డిక్రీ పేర్కొంది.ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోమవారం మాట్లాడుతూ, ఖూ ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని, వీరిలో 200 మందికి పైగా చిన్నారులు ఉన్నారని, కొన్ని పొరుగు దేశాలు దాడులకు వీలు కల్పించాయని ఆరోపించారు.


# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతు బంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు.

వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం






**హైదరాబాద్ ,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాకవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. కోవిడ్-19 సమయంలో సమాజంలోని వేదన, భయం, మానవీయ కోణాలను వ్యక్తపరుస్తూ సిధారెడ్డి రచించిన 'అనిమేష' గ్రంథానికి గాను ఈ అవార్డు ప్రకటించినట్లు అకాడమీ తెలిపింది.ఈ నెల 31న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు , ప్రధాన అడ్మిన్ కవయిత్రి అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, కటుకం కవిత, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డా. శ్యామ్ సుందర్, రుద్రాంగి కమల, రుద్ర మాణిక్యం తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్దులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్దులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు విద్యార్దులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్దులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్దులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.విద్యార్దులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి ధైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్ష లు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

# ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం..అమరజీవి పొట్టి శ్రీరాములు

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన బిసిలకు కేటాయింపులు

● డిప్యూటి సిఎం భట్టితో బిసి మంత్రుల భేటీ

**హైదరాబాద్ ,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్‌లో కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహేష్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. బీసీ ప్రైవేట్ బిల్‌పై కూడా చర్చ జరిగింది. తెలంగాణ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సోమవారం సమావేశం అయింది. సమావేశం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతలకు దిశా నిర్దేశర చేశారు. అసెంబ్లీ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఏదో ఒక సాకు చెప్పి సభ్యులు గైర్హాజరు కావద్దని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ అనుమతులు రద్దు చేయాలి

**కొత్త క్రషర్ టెండర్లకు పర్మిషన్లు ఇవ్వొద్దు..**

**కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన**

**పత్తిపాక గ్రామ ప్రజాప్రతినిధులు**

**శాయంపేట,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ వల్ల స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాని అనుమతులను తక్షణమే రద్దు చేయాలని జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పత్తిపాక గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యుల బృందం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. క్రషర్ నుండి వెలువడుతున్న విపరీతమైన దుమ్ము, శబ్ద కాలుష్యం కారణంగా గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పర్యావరణ నిబంధనలను తుంగలో తొక్కి క్రషర్




నిర్వహిస్తున్నారని, దీనివల్ల పంట పొలాలు కూడా దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులకు మించి తవ్వకాలు జరిపారని, బోర్ బ్లాస్టింగ్స్ వల్ల ఇండ్లు పగుల్లుపడుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న క్రషర్‌తోనే తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుంటే, కొత్తగా మరో క్రషర్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త క్రషర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు మంజూరు చేయకూడదని కోరారు. “గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ తమకు ముఖ్యమని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్రషర్లపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి పెద్ద



ఎత్తున ఆందోళనలు చేపడతాం“ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక ఉప సర్పంచ్ తుడుం రాజు, వార్డు మెంబర్లు నాలికె వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరపు సాయి లక్ష్మి, కొడిమాల మహేందర్, గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్, చిట్టి రెడ్డి పద్మ జంగారెడ్డి, ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి రాజు, నాయకులు పెండేల కిరణ్, పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు





**ములుగు,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 46 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 13, ఇందిరమ్మ ఇండ్లు 04, పెన్షన్ 06, ఉద్యోగల కల్పన 06, ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం..

**హనుమకొండ : మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం మార్చి 15 ను పురస్కరించుకొని కాకతీయ ప్రభుత్వ కళాశాల కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ రోజు వినియోగదారుల హక్కులుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వినియోగదారుడే కావున మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువును జాగ్రత్తగా పరిశీలించి కొనాలని, ఆహార పదార్థాలు కలుషితమవుతున్నందున వినియోగదారులు జాగ్రత్త వహించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ స్వచ్ఛంధ



సంస్థ హన్మకొండ జిల్లా నిర్వాహకులు వక్తలుగా వ్యవహరించారు. వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ చైర్మన్ జి.ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ వినియోగదారులు హక్కులతో పాటు తమ బాధ్యతలను గుర్తించి వస్తు సేవలను పొందాలని అన్నారు. రాష్ట్ర వైస్ చైర్మన్ ఆర్.కేశవరెడ్డి గారు మాట్లాడుతూ యువత ఆన్ లైన్ లో కొనుగోలు చేసే వస్తువుల పట్ల




అప్రమత్తత గా ఉండాలని పేర్కొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీమతి విశాల రావు గారు విద్యార్థిని విద్యార్థులకు వినియోగదారుల హక్కులు మరియు చట్టాలను వివరించారు. కళాశాల కన్స్యూమర్ క్లబ్ సమన్వయకర్త డా. వి.ఎస్ ఉమాదేవి గారు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రాధాన్యతని వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి రజనీ లత, కామర్స్ విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ రాజశేఖర్, కన్స్యూమర్ క్లబ్ సభ్యులు డాక్టర్ బి.శ్రీనివాస్, అధ్యాపకులు డా. యాకూబ్, డా.చిన్న, డా. అనిల్ కుమార్, డా. కుమార్, డా. మహేందర్, డా.వందన, డా. సునీత, నవీన్, వినయ్, మాధవ శంకర్, బాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగారావుపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం



**గంగాధర మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం రంగారావు పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం శ్రమిస్తున్న సఫాయి కార్మికులు మరియు వాటర్ మెన్లను సర్పంచ్ దాసరి శంకరయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఎండనక, వాననక పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, వారిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందినీ శాలువాలతో సత్కరించి వారికి అవసరమైన సామగ్రి ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ద్యావ బహద్దూర్ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేలుపట్ల వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టాటా ఏస్ వాహనం... వ్యక్తి పరిస్థితి విషమం



**ఏపీ అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు పట్టణం మేలుపట్ల సమీపంలో ద్విచక్ర వాహనాన్ని టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఆంజనేయులు కుమారుడు పవన్ తీవ్రం గాయపడ్డాడు. వెంటనే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పవన్ ను స్థానికులు హుటాహుటిన పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సిఫారసు మేరకు పవన్ కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెన్నూరు పీహెచ్‌సీలో మెగా హెల్త్ క్యాంప్

**మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు**

**సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**

**కల్లూరు, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌ను సోమవారం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ వైద్య సేవలను ఆయన పరిశీలించారు. క్యాంప్‌లో అందుబాటులో ఉంచిన మందులు, వైద్య పరికరాలు, రోగులకు అందిస్తున్న సేవలు తదితర అంశాలపై వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు



అవసరమైన చికిత్సలు సమయానికి అందుతున్నాయా అనే విషయాలను కూడా తెలుసుకున్నారు. అలాగే చికిత్స కోసం వచ్చిన రోగులతో సబ్ కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు, ఆసుపత్రిలో అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది కట్టుబాటుతో పనిచేయాలని సూచించారు.



అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో గ్రామ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన చికిత్సలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, వైద్య అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పుంగనూరు ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన బి. సురేష్ బాబు



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా సీనియర్ న్యాయవాది బి. సురేష్ బాబు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల మేరకు ఆయన సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నియామక పత్రాలను అందుకున్నారు. అనంతరం పుంగనూరు కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫా ను కలిసి ఏజీపీగా తన బాధ్యతలను అధికారికంగా చేపట్టారు. సురేష్ బాబుకు న్యాయవాద వృత్తిలో ఉన్న సుదీర్ఘ అనుభవం మరియు ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం, బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మూడేళ్ల కాలపరిమితికి ఆయనను ఈ పదవిలో నియమించింది. తన నియామకం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిబద్ధతతో విధులను నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, తోటి న్యాయవాదులు మరియు మిత్రులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

# స్త్రీల సాధికారతకు స్వయం ఉపాధి మార్గం

**- రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్**

**- ఖమ్మంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్త్రీలు సాధికారత సాధించి స్వయం ఉపాధితో తమ కాళ్ల మీద తాము నిలబడటం సమాజానికి ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం పట్టణంలోని యూపిహెచ్ కాలనీలో ‘సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్‘ (సిడిఏ) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ జీవితాలను మరింత స్థిరంగా



మార్చుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచన ఉందని తుమ్మల యుగంధర్ తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలను సిడిఏ సంస్థ ముందుగా చేపట్టడం అభినందనీయమని నిర్వాహకులు సిడిఏ కార్యదర్శి రెవరెండ్ ఎనోష్ కుమార్ ను అభినందించారు. సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలకు తమ వంతు సహకారం అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ఎటువంటి సహాయం కావాలన్నా తమవంతు సహకారం తప్పకుండా అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్ల సహాయంతో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు ఆదారం కావాలని ఆయన



ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మరింత విస్తరించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిఏ కార్యదర్శి ఎనోష్ కుమార్, క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్, టీఎన్జీవో గెజిటెడ్ ఖమ్మం టౌన్ అధ్యక్షులు ఇంజం కృష్ణార్జునరావు, కర్లకుంట దావీదు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# మహనీయుల ఆలోచనలను ఆచరణలో పెట్టాలి

**ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు**

**త్యాగస్ఫూర్తి, సేవాభావమే యువతకు ఆదర్శం**

**ఆయన జీవితం త్యాగానికి ప్రతీక**

**ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు**





**కల్లూరు, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సమాజం అభివృద్ధి చెందాలంటే మహనీయుల ఆలోచనలను, త్యాగస్ఫూర్తి, సేవాభావమును ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు పిలుపు నిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సోమవారం కల్లూరు పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక చారుగుండ్ల నాగేశ్వరరావు వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ, మండల , పట్టణ ఆర్యవైశ్య సంఘాలు, కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య ప్రముఖులు జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, ఆయన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. వారి త్యాగస్ఫూర్తి, సేవాభావం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పొట్టి శ్రీరాములు జీవితం త్యాగానికి ప్రతీకగా నిలిచిందని, భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన పోరాటం ఎంతో గొప్పదని వారు గుర్తు చేశారు. సమాజం అభివృద్ధి చెందాలంటే ఇటువంటి మహనీయుల ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. యువత ఆయన ఆశయాలను తెలుసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, దోసపాటి కృష్ణార్జునరావు, చలువాది నగేష్, చారుగుండ్ల అచ్చ్యుతరావు, చారుగుండ్ల వెంకటేశ్వరరావు, నాగుబండి శ్రీనివాసరావు, చుండూరు శ్రీనివాసరావు, మిట్టపల్లి రాఘవరావు, మధు ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని మహనీయుడికి నివాళులర్పించారు.

# కాంగ్రెస్ 6గ్యారెంటీలు అన్ గ్యారెంటీగా మారాయి...

**- కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలతో**

**ం ప్రజానీకాన్ని మోసం చేసింది...**

**- రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం..**

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**





**తిమ్మాపూర్,మార్చి16(పీసీడబ్ల్యూ న్యూస్):** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి నిలువునా మోసం చేసిందని , కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు ఆన్ గ్యారంటీగా మారాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రోజున బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో ఉందన్నారు. నాడు అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి నేడు ఇచ్చిన వాగ్దానాలు, హామీల పై దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500 , రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు‘ రైతు భరోసా“కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలోరూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండాపోయిందన్నారు.చేయూత “ పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు.రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు. ఆరూగ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా 6 గారంటీలను సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలు కోసం బీజేపీ ప్రజల కు అండగా నిలుస్తుందని, ఎలాంటి పోరాటానికైనాసిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఆరూ గ్యారెంటీ ల అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.జిల్లా నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్ , పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎలుక పెల్లి స్వామి, మండల జనరల్ సెక్రెటరీ గొట్టుముక్కల తిరుపతిరెడ్డి. సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు, పబ్బతిరుపతి, సత్తయ్య కుమార్, హరిక్రిష్ణ కమెరా వెంకటేష్ ,అజయ్, ఈశ్వర చారి జాడి రాజు, రాఘవ రెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించిరి




**కరీంనగర్ మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు పొట్టి శ్రీరాములు కు ఘనంగా నివాళులు మహనీయులను ఆదర్శం గా తీసుకోవాలి మేయర్ శ్రీనివాస్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, గాంధీయా వాది అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు కరీంనగర్ లో :16 మార్చ్ సోమవారం రోజు ఉదయం పొట్టి శ్రీరాములు కాంశ్య విగ్రహం వద్ద ఘనంగా, పట్టణ ఆర్య వైశ్య సంఘం మరియు పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ సభ్యులు నిర్వహించారు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథులు పాల్గొని విగ్రహం నకు పూలమాల వేసి ప్రశాంగించారు పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్ష ద్వారా ప్రాణ త్యాగం చేసి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రము లోని తెలుగు మాట్లాడే వారికీ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయులని పెరకున్నారు అయన త్యాగం వలన ఆంధ్ర రాష్ట్ర ము తో దేశంలో భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు ఐయ్యాయని చెప్పారు మహాత్మా గాంధీ పిలుపు మేరకు రైల్వే ఉద్యోగం వదలి గాంధీ తో పాటు స్వాతంత్ర్య ఉద్యమం లో పాల్గొన్నారు ఉప్పు సత్యాగ్రహం, దండి యాత్ర సభర్మతి ఆశ్రమం లో సేవలందించి పలు మార్లు జైలు జీవితం అనబావించారు నెల్లూరు లో హరిజనులకు దేవాలయం ప్రవేశం కల్పించుటకు నిరీసన దీక్ష చేసి విజయం సాధించారు వారితో సహాపంక్తి భోజనాలు చేసారు గాంధీ గారితో ప్రశంస లు నిజమైన గాంధీయా జీవితం సాగించిన ఆయనను ఆదర్శం తీసుకోవాలి అని కోరారు విగ్రహం వద్ద అభివృద్ధి పనులు చేస్తాను అని తెలియ జేశారు ఈ కార్యక్రమం లో ప్రత్యేక ఆహ్వానితు లు గా కార్పొరేటర్ బందారు రమణ రెడ్డి పాల్గొన్నారు నగనూర్ రాజేందర్, ఉప్పల రామేశం నిర్వహణ జరిగిన ఈ వేడుకలు వివిధ సంఘాల నాయకులు చిదుర సురేష్, కన్న కృష్ణ, గుండ చంద్రమౌళి, రాచమళ్ళ ఆంజనేయులు, బండ సత్తయ్య, రావికంటి భాగ్య లక్ష్మి వాసవి క్లబ్ కాపుల్స్ కరీంనగర్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, బోడ్ల శ్రీ రాములు దేవిశెట్టి నవీన్, బిజెపి నాయకులు కుమార్మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతుబంధు రైతులకు అందేనా..?

**• బిఆర్ఎస్ మల్లంపల్లి మండల**

**యూత్ అధ్యక్షుడు మొర్రి రాజుయాదవ్**



**మల్లంపల్లి మండల ప్రతినిధి మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు రైతుబంధు ప్రకటనలతోనే సరిపోతుంది మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే వేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా రైతుబంధు వేయకుండా రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఈ యాసంగి పనుల సీజన్ పూర్తికావస్తున్న కూడా పెట్టుబడి సాయం అందక రైతులు అనేక ఇబ్బందులు పడడం జరుగుతుందని రైతులకు పెట్టుబడి సాయం ఎప్పుడు అందుతుందని రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజుయాదవ్ కోరుతూ కెసిఆర్ ఉన్నప్పుడు రైతులకు సకాలంలో రైతులకు రైతుబంధు మరియు ఎరువులు సకాలంలో అందేవి కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ ఎన్నికల ఓట్ల కోసమే కోడ్ ముగిసిన వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా నిధులు విడుదల చేయకపోవడం ద్వారా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రైతులను ఇబ్బంది పెట్టే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఎన్నికల వేళ పదిహేను వేలు ఇస్తామని నమ్మబలికి తీరా ఎన్నికలు ముగిశాక 12వేల రూపాయలు మాత్రమే ఇచ్చి మోసం చేసిందన్నారు. ఆ 12వేల రూపాయలు కూడా వ్యవసాయ పనుల సందర్భంగా ఇవ్వక రైతులను నట్టేట ముంచిన ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగానే ప్రజలు చూస్తున్నారనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. అలాగే విత్తనాలు ఎరువులు కొనుగోలు సమయానికి డబ్బులు అందక అధిక మిత్తికి డబ్బులు తీసుకువచ్చి మరి వ్యవసాయం చేయడం జరుగుతుంది. కావున ప్రభుత్వం తక్షణమే రైతుబంధు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. వెంటనే రైతుల ఖాతాల్లో అన్ని విడతల రైతు బంధు డబ్బుకు జమ చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా పెద్దఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# గంగాధర పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం



**గంగాధర మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఈరోజు గంగాధర లోప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గంగాధర మండల పరిధిలోని గంగాధర గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు గ్రామ సిబ్బందిని ఉద్దేశించి ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సఫాయి కార్మికులు మరియు వాటర్ మెన్లను సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఎండనక, వాననక పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, వారిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి శాలువాలతో సత్కరించి వారికి అవసరమైన సామగ్రి ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మార్చి 22న ప్రపంచ జిల్లా దినోత్సవం








**గంగాధర మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు మార్చి 22 న ప్రపంచ జల దినోత్సవం ను పురస్కరించుకొని ముందస్తుగా నాగుల్లమల్యాల గ్రామంలో సరస్వతి హై స్కూల్ గర్శకుర్తి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు మాట్లాడుతూ నీటిని సంరక్షించుకుంటే భవిష్యత్ తరాలకు మనం గొప్ప నిధిని ఇచ్చిన వారామవుతామని తెలిపారు. నాగులమల్యాల గ్రామ సర్పంచ్ ఎల్. చంద్రకళ –మోహనరావు , ఉప సర్పంచ్ కె. వెంకటేశ్ , గ్రామ పంచాయతీ సెక్రటరీ కవిత ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నట్లు పాఠశాల కరెస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్ తెలిపారు.

# జెవివి మాజీ నాయకులు మోరంపూడి సత్యనారాయణ మృతి




**ఖమ్మం ప్రతినిధి, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్యనారాయణ సోమవారం మృతి చెందారు.. ఆయన మృతికి జెవివి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. సత్యనారాయణ జన విజ్ఞాన వేదిక పర్యావరణం, వ్యవసాయ వ్యవసాయం సబ్ కమిటీ కన్వీనర్ గా నూతన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయడంతో పాటు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు నూతన పద్ధతులను అమలు చేసేవారు. అలాగే బిటి పత్తి విత్తనాలను వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు సహకారంతో తయారు చేయించి కేజీ కేవలం 100 రూపాయలకే మన జిల్లా రైతులకు అందజేశారు. 1990 నుండి నిర్వహించబడిన అక్షరాస్యత ఉద్యమంలో జోనల్ కోఆర్డినేటర్ గాను, రిసోర్స్ పర్సన్ గాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేలాది మందిని అక్షరాసులుగా చేయడంలో తన వంతు పాత్రను పోషించారు. తల్లాడ ,కల్లూరు ప్రాంతాల్లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ ప్రారం భకులలో ఆయన ఒకరు. గణిత ఉపాధ్యాయుడుగా, ప్రధానో పాధ్యాయుడిగా, ఎంఈఓ గా తన బాధ్యతలను అత్యంత క్రమశి క్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ సామాజిక మార్పుకు రాజకీయ రంగంలో కూడా తన వంతు కృషి చేశారు. వారి లేని లోటు జన విజ్ఞాన వేదిక్కు భర్తీ చేయలేనిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్, కే రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేసారు. మోరంపూడి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# మున్సిపాలిటీ ఆవరణలోనే దొంగతనం..!

**భారీ ఇనుప ఛానల్ మాయం ఎవరి అండతో**

**కల్లూరు మున్సిపాలిటీలో సంచలనం కళ్లముందే మాయం అయిన డోజర్ బ్లేడ్ ఛానల్**

**భద్రత ఎక్కడ..? మున్సిపాలిటీ కార్యాలయం నుంచే పరికరం గల్లంతు**

**ప్రజల డబ్బుతో కొన్న సామగ్రి మాయం అధికారుల నిర్లక్ష్యమా..? లేక అంతర్గత వ్యవహారమా..?**



**కల్లూరు, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో సంచలన ఘటన చోటుచేసుకుంది. మున్సిపాలిటీకి చెందిన డోజర్ బ్లేడ్‌కు ఉపయోగించే భారీ ఇనుప ఛానల్ అనుమానాస్పద పరిస్థితుల్లో మాయం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురు కలిసి మాత్రమే ఎత్తగలిగేంత బరువైన ఈ ఇనుప ఛానల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలోనే ఇలా పరికరం మాయం కావడం వెనుక ఎవరి అండ ఉంది అనే ప్రశ్న ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ప్రజల పన్నులతో కొనుగోలు చేసిన మున్సిపాలిటీ సామగ్రి ఇలా కార్యాలయం ప్రాంగణం నుంచే కనిపించకుండా పోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజూ సిబ్బంది రాకపోకలు ఉండే ప్రదేశంలో ఇంత పెద్ద ఇనుప పరికరం మాయం కావడం సాధారణ విషయం కాదని, ఇది యాదృచ్ఛిక ఘటన కాదని కూడా కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, కాలువలు శుభ్రపరిచే పనులకు ఉపయోగించే డోజర్ యంత్రానికి ఈ ఇనుప ఛానల్ కీలక భాగమని సిబ్బంది చెబుతున్నారు. ఇటీవల వరకు కార్యాలయం ఆవరణలోనే ఉంచిన ఈ పరికరం అకస్మాత్తుగా కనిపించకపోవడంతో మున్సిపాలిటీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. అయితే ఈ ఘటన ఎప్పుడు జరిగింది? ఎవరు తీసుకెళ్లారు? అనే విషయాలపై ఇప్పటికీ స్పష్టత రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కల్లూరుమున్సిపాలిటీ కార్యాలయం వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా? ఉంటే అవి పనిచేస్తున్నాయా? అనే అంశాలు కూడా ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి. సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే ఈ ఘటనకు సంబంధించిన వివరాలు బయటపడేవని స్థానికులు అంటున్నారు. భద్రతా ఏర్పాట్లు సక్రమంగా లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగి ఉండొచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇంత భారీ పరికరాన్ని తీసుకెళ్లాలంటే సాధారణంగా వాహనం అవసరం అవుతుందని, కార్యాలయం వద్ద ఎవరికి తెలియకుండా అది ఎలా బయటకు వెళ్లిందనే ప్రశ్న కూడా ఇప్పుడు వినిపిస్తోంది. ఈ ఘటన వెనుక అంతర్గత సహకారం ఉందా అనే అనుమానాలను కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై మున్సిపాలిటీ కమిషనర్, మున్సిపాలిటీ మేనేజర్ మరియు మున్సిపాలిటీ చైర్మన్ వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులెవరో గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ ఆస్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మున్సిపాలిటీ ఆవరణలోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం పట్టణంలో చర్చనీయా ంశంగా మారింది. అధికారులు వెంటనే చర్యలు తీసు కుని నిజాలను వెలుగులోకి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో కూడా పాత లైట్లు సామానులు కూడా అమ్మినట్లు సమాచారం తెలియ వచ్చింది. లేదంటే ఈ ఘటనపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగే అవకాశముందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి అధికారులకు వినతి...

**● మజ్జిగ ప్యాకెట్లు మంచినీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించాలని విజ్ఞప్తి.**





**పెద్దపల్లి జిల్లా,మార్చి16(పీసీడబ్ల్యూ న్యూస్):** సోమవారము రోజున వేసవి ఎండల దృష్ట్యా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పనివేళలు మార్చాలని సింగరేణి ఆర్ జీ వన్ ఎస్ ఓ టు జి ఎం శ్రీ చంద్రశేఖర్ కి, సివిల్ డీజీఎం శ్రీ వరప్రసాద్ కి, ఫారెస్ట్రీ మేనేజర్ శ్రీ బానోత్ కర్ణకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ శనగల శ్రీనివాస్ మాట్లాడుతూలి రోజురోజుకు పెరుగుతున్న ఎండల వేడితో కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బకు గురవుతున్న పరిస్థితి ఉన్నది. కాంట్రాక్టు కార్మికులకు పనివేళలో మార్చడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించాల్సిన సింగరేణి యాజమాన్యం ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేసవిని తట్టుకునే విధంగా తగు రక్షణ చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పని వేళలు మార్చే విధంగా తగు చర్యలు తక్షణమే తీసుకోవాలని సింగరేణి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ బడ్జెట్లో విద్యకు 15% నిధులు కేటాయించాలి

**అర్బన్ నక్సలైట్ల ప్రభావంతో రూపొందిన విద్యా కమిషన్ నివేదికను బహిష్కరించాలి**

**- యువ న్యాయవాదులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**- బీజేవైఎం నాయకులు, న్యాయవాది నక్క ప్రమోద్**



**కరీంనగర్,మార్చి16(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విద్య ప్రధాన ఆధారం. నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటేనే సమాజం ముందుకు సాగుతుందనీ, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ "అభయహస్తం" పేరుతో నిర్వహించిన ప్రచారంలో విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీ మేరకుతెలంగాణ బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి బీజేవైఎం నాయకులు,న్యాయవాది నక్క ప్రమోద్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా భారత్ జోడో యాత్ర సందర్భంగా విద్యారంగ విషయంలో ప్రజలకు హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువ న్యాయవాదుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పలు హామీలు ఇచ్చిందన్నారు. ముఖ్యంగా 5 సంవత్సరాల లోపు ప్రాక్టీసింగ్ జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల రూ.5,000 గౌరవ భృతి ఇవ్వడం, యువ న్యాయవాదులకు ప్రత్యేక ఇన్స్టిట్యూట్ ద్వారా శిక్షణ అందించడం,బార్ కౌన్సిల్కు ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల నిధులు కేటాయించడంవంటి హామీలు ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సుమారు 2500 నుండి 3500 వరకు నూతనంగా అడ్వొకేట్లు తెలంగాణలో ఎన్రోల్ అవుతున్న నేపథ్యంలో, యువ న్యాయవాదుల సంఖ్య నిరంతరం పెరుగుతుందని, అయితే ఈ హామీలు ఇప్పటివరకు అమలులో కనిపించడం లేదని. యువ న్యాయవాదులు తమ వృత్తి ప్రారంభ దశలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ఈ హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పాఠశాల భవనాలు, ఉపాధ్యాయుల ఖాళీలు, ఆధునిక విద్యా సదుపాయాలు మెరుగుపడాలంటే విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించడం అత్యవసరం అని అన్నారు. రాబోయే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని ఆయన కోరారు. అర్బన్ నక్సలైట్ల అని చెప్పుకునే వారి చేత తయారు చేసిన విద్యా కమిషన్ నివేదికలో అనేక తప్పుగా తడకలాగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి నివేదికలు విద్యా వ్యవస్థను బలోపేతం చేయకుండా సమాజంలో గందరగోళాన్ని సృష్టించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అర్బన్ నక్సలైట్ల ప్రభావంతో రూపొందిన విద్యా కమిషన్ నివేదికను ప్రభుత్వం వెంటనే బహిష్కరించి, దేశ అభివృద్ధికి దోహదపడే జాతీయ విద్యా విధానం ను తెలంగాణలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని న్యాయవాది, బీజేవైఎం నాయకులు నక్క ప్రమోద్ డిమాండ్ చేశారు.

# జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**● బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత: అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు**



**ములుగు జిల్లా,మార్చి16(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగాజిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశమును జిల్లా సంక్షేమ అధికారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు హాజరై మాట్లాడుతూ మన జిల్లాలో నూతనంగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ జిల్లా బాలల పరిరక్షణ కమిటీ జిల్లా కలెక్టర్ చైర్మన్ గా 14 మంది జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. జిల్లాలో ఉన్న మండల, గ్రామ, వార్డు బాలల పరిరక్షణ కమిటీలను సమన్వయం పరుస్తూ జిల్లాలోని బాలలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తుందని అన్నారు. జిల్లాలోని బాలల రక్షణ పై అవగాహన కల్పించడం, ఆరు సంవత్సరాల పైబడిన బాలలందరూ బడికి వెళ్లేలా చూడడం, బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించడం, బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించడం, గ్రామ సభల్లో బాలల గురించి చర్చించేలా చూడటం, బాల్యవివాహాల వల్ల, పిల్లలను పనిలోకి పంపించడం వల్ల ఎదురయ్యే అనర్థాలను గుర్తించి అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలను బాలల స్నేహపూర్వక గ్రామంగా, బాలల ఆదర్శ గ్రామాలుగా మార్చేందుకు కృషి దిశగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లాలోని బాలల హక్కుల సంరక్షణ కొరకు పని చేసే జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ తదితర సంస్థలని పర్యవేక్షిస్తూ ఉన్నతమైన సేవలను బాలలకు అందేలాగా ఈ కమిటీ చూస్తుందనీ జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమ లత తెలిపారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కమిటీ సభ్యులకు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ కమిటీ సభ్యులతో కలసి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వివిధ జిల్లా అధికారులు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలకై ఖమ్మం జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు












**- యూనియన్ల కతీతంగా హాజరై మద్దతు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు**

**- ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్**

**- ఖమ్మం ప్రెస్ క్లబ్లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖమ్మం జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5గంటకు ముగించారు. తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహారదీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ.. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూధాన్ భూమి, వెలుగుమట్ల పేద ప్రజలు సాధించిన పోరాటంను జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాలని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామాల సత్యనారాయణ, ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్ట్ నాయకులు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన్న నర్సయ్య, పసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, కిరా9 రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవాజీవన ప్రియా, బిక్షం, ఫాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులు, బెస్త, చేపల విక్రయదారులకు ప్రయోజనకరంగా కేంద్ర ప్రభుత్వ పథకం ...

**● సిఎస్ సివిఎల్ ఈ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేముల అనిల్ కుమార్...**



**కరీంనగర్,మార్చి16(పీసీడబ్ల్యూ న్యూస్):** మత్స్యకారులకు, ఆక్వా రైతులకు ప్రధాన మంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన కింద తక్కువ వడ్డీకే బ్యాంక్ లోన్ లు, ఇన్సూరెన్స్, సబ్సిడీలు, శిక్షణ వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడమే లక్ష్యంగా ఇట్టి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు సి ఎస్ సి వి ఎల్ ఈ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేముల అనిల్ కుమార్ తెలిపారు మల్కాపూర్ లోని సి ఎస్ ఎస్ సి సెంటర్ లో మత్యకారులకు ధ్రువీకరణ పత్రాలను అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎఫ్ డి పి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా నేరుగా చేపల క్రయ విక్రయాలు బహిరంగ మార్కెట్ లో రిజిస్ట్రేషన్, ఇ-వేలం, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. దీని ద్వారా చేపలు పట్టడం, విక్రయించే ముదిరాజులు, బెస్త ఇట్టి రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి వారి వ్యాపారాన్ని మరింత అభివృధి పరుచుకోవడానికి ఎంతో దోదపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్యకారులు దగ్గరలోని సి ఎస్ సిసెంటర్ లో తమ పేర్లను నమోదు చేసుకుని ధ్రువీకరణ పత్రాలను పొందాలని సూచించారు. మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపే ఇట్టి పథకాన్ని తీసుకువచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ కి ,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**• మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి**

**ఉప్పల్ మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామంతపూర్ డివిజన్ కామాక్షిపురం కమిటీ హాల్ లో నమ్మోజు నాగలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలకు బిజెపి పార్టీ రామంతపూర్ డివిజన్ పూర్వ కార్పొరేటర్ బండారి శ్రీవాణి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహించగా, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి ఆయమ్మలు, ఆశా వర్కర్లు, ఆర్పీలను వారి సేవలను గుర్తించి సన్మానించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని చిన్నారి భరతనాట్య ప్రదర్శనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆకారపు శరణ్య, గడ్డం భవాని, బీజేపీ సీనియర్ నాయకుడు వెంకన్న, సురేష్ రెడ్డి (జనసేన రాష్ట్ర నాయకులు), ఏఐవిఎఫ్ జాతీయ వ్యవస్థాపకులు



జైన్ కుమార్ విశ్వకర్మ, అంబర్ పేట డివిజన్ మహిళా అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే స్వాతి ,కె.రేఖ విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళా వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులురామంతపూర్ డివిజన్ మహిళా వింగ్ అధ్యక్షులు ఎన్. నాగలక్ష్మి మాట్లాడుతూ రామంతపూర్ డివిజన్‌లో మహిళల కోసం మహిళా కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని కోరారు. ఏఐవిఎఫ్ గత 7 సంవత్సరాల నుండి మహిళలను



ప్రోత్సహిస్తూ వారికి చట్టసభల్లో గౌరవం దక్కాలని ఉద్దేశంతో ఏఐవిఎఫ్ పని పనిచేస్తుందని, మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని, మహిళలు తలుచుకుంటే సాధించాలని ఏమీ లేదని, రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు. అవంతి ఎస్. సునీత, జి. మాధవి,ఉప్పల్ డివిజన్ అధ్యక్షురాలు కె. విజయలక్ష్మి, నోమేశ్వరి, వి సరిత, కే విజయలక్ష్మి, వి సంగీత, ఎం రమ, కే. రత్నమాల, వరలక్ష్మి, పాల్గొన్నారు.

# ఈడిగపల్లి అడ్డకొండపై కార్చిచ్చు మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు మండలం ఈడిగపల్లివద్దఉన్న అడ్డకొండపై సోమవారం కార్చిచ్చు సంభవించింది. కొండపై మంటలు చెలరేగి క్రమంగా వ్యాపించాయి. దీనిని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తమ సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సాయంతో నీటిని చల్లి మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. కొండపై చెట్లు ఎక్కువగా ఉండటంతో మంటలు అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా ఇక నుంచి మంటలను అదుపు చేశారు.

# దళితుల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

**దళిత ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం సిగ్గులేని చర్య**

**బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి**

**మందుల సామేలు మాటలను వక్రీకరించారు**

**జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్**

**కరీంనగర్ టౌన్ మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఇంటిపై ఆర్ఎస్ఎస్ బిజెపి కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని నిరసిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా వద్ద రాస్తారోకో చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ మరియు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ మొన్నటి రోజు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజు గాంధీభవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ బ్రాహ్మణులు చదివిన మంత్రాలకు అర్థాలు దళిత బహుజనులకు తెలియదని మాట్లాడారే తప్ప ఏ ఒక్క సామాజిక వర్గాన్ని కించపరిచేలాగా మాట్లాడలేదని, బిజెపి ఆర్ఎస్ఎస్



మనువాదులు ముఖ్యంగా బండి సంజయ్ మందుల సామేలు వ్యాఖ్యలను పూర్తిగా వక్రీకరించి కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలతో మనువాద గుండాలు మందుల సామేలు ఇంటిపై దాడి చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు. దళితుల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని కులాల పేరు మీద మతాల పేరు మీద రాజకీయాలు చేసే బండి సంజయ్ ఇకనైనా వాటిని మానుకోవాలని ఆయన హితవు పలికారు. దళితుల ఆత్మగౌరవ చిహ్నంగా ఉన్న దళిత ప్రజా ప్రతినిధుల మీద దాడి చేస్తే చూస్తూ ఊరుకోమని కచ్చితంగా ప్రతిదాడులు చేస్తామని ఆయన హెచ్చరించారు. వెంటనే బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిచో దళిత సంఘాల నేతృత్వంలో పెద్ద ఎత్తున కార్యచరణ చేపట్టి కరీంనగర్లోని ఆయన ఇంటిని ముట్టడిస్తామని, కరీంనగర్లో బండి సంజయ్ తిరగనివ్వమని ఆయన హెచ్చరించారు. మనువాద నాయకులు కావాలని దళిత నాయకులను టార్గెట్ చేసే విధంగా చర్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు. దళిత సంఘాల నాయకులు కాదాశి ప్రభాకర్, సముద్రాల అజయ్, సుద్దాల లక్ష్మణ్, మీసాల సాయిలు, గజ్జల ఆనందరావు, తాండ్ర శంకర్ బాబు, వాసాల శ్రీనివాస రావణ్, కనకం విద్యాసాగర్, సముద్రాల లక్ష్మణ్, మనోహర్, ఎర్ర శ్రీనివాస్, గడపల విజయ్ కుమార్, తబలా అంజయ్య, ఆరేపల్లి ఓదేలు, శ్యామ్, భాస్కర్, కోండ్ర స్వరూప, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాట యోధుడు 'ఏలూరి'

**• టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జయపాల్**

**• జిల్లా కోర్టు బార్ హాల్లో ఏలూరికి ఘనంగా సన్మానం...**



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాట యోధుడు 'ఏలూరి శ్రీనివాసరావు అని టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జయపాల్ అన్నారు. డిప్యూటీ సీఈఓగా పదోన్నతి పొందిన టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావును జిల్లా కోర్టులో సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ సీఈవో పదోన్నతుల్లో భాగంగా ఏలూరి సైతం డిప్యూటీ సీఈవోగా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం కోర్టుకు విచ్చేసిన ఆయనను లాయర్లు మిత్రులు ఘనంగా సన్మానించారు. నిరంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ఏలూరి చేస్తున్న కృషిని వారు కొనియాడారు. మూడు దశాబ్దాలుగా ఏలూరి వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో పనిచేస్తూ సంఘ నాయకుడిగా ఎదిగారాన్నారు. మూడు దశాబ్దాల అనంతరం ప్రభుత్వ గుర్తింపు పొందిన టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆత్మీయులు శాలువాతో సన్మానించారు. ఖమ్మం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సమావేశమందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జయపాల్, జిల్లా నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, బిట్టా ప్రవీణ్, ఫుడ్ సేఫ్టీ అధికారి లోకేష్, సీనియర్ న్యాయవాదులు కందాల క్రాంతి కుమార్, కర్లపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేసింది



**• 6 గ్యారంటీలను అమలు చాతకాకపోతే కాంగ్రెస్ సర్కార్ గద్దె దిగాలి... • బీజేపీ మండల అధ్యక్షులు కుంట తిరుపతి...**

**కరీంనగర్ జిల్లా,మార్చి16(పీసీడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీల గారడి ప్రజలందరికీ అర్థమైందని, 6 గ్యారంటీలు పెద్ద బోగస్ అని బిజెపి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రోజున బిజెపి కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారెంటీ ల పేరిట ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా మండిపడ్డారు. రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు.. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలోరూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండా పోయిందన్నారు.చేయూత " పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు.రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందని ఆయన మండిపడ్డారు. ఆరూగ్యారంటీలు చేతకాకపోతే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కోమటిరెడ్డి అంజన్ కుమార్ నునుగొండ మానస ప్రవీణ్ ఉప సర్పంచ్లు ఆరె నరేష్ గౌడ్ కట్ల వెంకటేష్ బిజెపి నాయకులు గుంజేటి శివకుమార్ కెశీచ శేఖర్ సోమిరెడ్డి సత్యనారాయణరెడ్డి జవ్వాజి రమేష్ వేముల అనిల్ కుమార్ సోమినేని కర్ణాకర్ పోర్తి అనిల్ కోప్పుల హరిప్రసాద్ ప్రదీప్ సురేష్ రవి తదితరులతోపాటు వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ విమర్శించే స్థాయి బోడే రామచంద్ర యాదవ్‌కు లేదు: నియోజవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్



**ఏపీ అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**
పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, బోడె రామచంద్ర యాదవ్ కు లేదని జనసేన పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్ అన్నారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై బోడె రామచంద్ర యాదవ్, మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. 2018 ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి పోటీ చేసిన బోడె రామచంద్ర యాదవ్ కు 18 వేల ఓట్లు రావడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో సొంత పార్టీ పెట్టి పోటీ చేస్తే బోడె రామచంద్ర యాదవ్ కు కేవలం 4000 ఓట్లు రావడం ఆయన స్థాయిని గుర్తించిందన్నారు. చంద్రబాబు దోచుకుంటే వాటా కోసం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నాడని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి బోడె రామచంద్ర యాదవ్ కు మాజీమంత్రి రామచంద్రారెడ్డి కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుల నరేష్, భార్గవ్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసానికి ప్రతీక వెంకట సాయి నగర్ అధ్యక్షుడుగా విజయేందర్ రెడ్డి ఏకగ్రీవం





## అభివృద్ధి పనులతో ప్రజల మనసు గెలుచుకున్న విజయేందర్ రెడ్డి

## పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి చేస్తా, కాలనీ సమస్యల పై పరిష్కారానికి కృషి చేస్తా

**ఉప్పల్ మార్చి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామంతాపూర్ బగాయత్ వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జర్నలిస్టు విజయేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన నామినేషన్ ప్రక్రియలో అధ్యక్ష పదవికి విజయేందర్ రెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ ప్రకటించింది. కాలనీ అభివృద్ధికి గతంలో చేసిన సేవలను గుర్తించి కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైనట్లు ప్రకటించగానే కాలనీలో సంబరాలు జరిగాయి. స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి విజయేందర్ రెడ్డి చేసిన కృషి ఫలితంగానే ఆయనకు ఈ గౌరవం దక్కిందని కాలనీ వాసులు తెలిపారు. ప్రత్యేకంగా కాలనీలో జీవో ఆర్.టి నెంబర్: 445 ద్వారా ఇంటి నెంబర్ల కేటాయింపు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, సిసి రోడ్లు నిర్మాణం, బాక్స్ కల్వర్టు పనులు చేపట్టడం వంటి కార్యక్రమాలను ఆయన ముందుండి పూర్తి చేయించారు. అదే విధంగా వీధి లైట్ల ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు, త్రీఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా విజయేందర్ రెడ్డికి మంచి గుర్తింపు ఉందని స్థానికులు పేర్కొన్నారు. విజయేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం కాలనీకి గర్వకారణమని పలువురు రాజకీయ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న చర్యలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు విజయేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విజయోత్సవ ర్యాలీలో స్థానిక ప్రజలు, యువకులు, పెద్దలు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అరుణ్ పాటేల్, బిఆర్ఎస్ సీనియర్ లీడర్ యండి. జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ విజయేందర్ రెడ్డి పార్టీ రాజకీయాలకు అతీతంగా కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి కార్యక్రమాలకు మేమంతా పూర్తి సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన విజయేందర్ రెడ్డి కాలనీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో వెంకట సాయి నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడం లక్ష్యమని తెలిపారు. వెంకట సాయి నగర్ కాలనీ అభివృద్ధికి



విజయేందర్ రెడ్డి ఎంతో కృషి చేశారు. ఆయన చేసిన సేవలను గుర్తించి కాలనీ ప్రజలు ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనందకరం. భవిష్యత్తులో కూడా కాలనీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కార్యక్రమాలకు మా పూర్తి మద్దతు ఉంటుంది. పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన తీసుకున్న చర్యలు ప్రశంసనీయం. విజయేందర్ రెడ్డి నాయకత్వంలో వెంకట సాయి నగర్ కాలనీ అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉంది. కాలనీ ప్రజలందరినీ కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఆయనకు మేమంతా సహకారం అంది స్తాము అందిస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# నేషనల్ అవార్డు అందుకున్న మల్లేశం గౌడ్



**పరకాల, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ తన సేవలకు గుర్తింపుగా "సేవా రత్న" జాతీయ అవార్డు 2026 అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో మార్చి 15న నిర్వహించిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ అవార్డును బహుజన సాహిత్య అకాడమీ (BSA) జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాల సాహిత్యం, సేవలను ప్రోత్సహించే లక్ష్యంతో బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులు, సంఘసేవకులు, రచయితలు, కవులు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేస్తుందని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు 600 మంది ప్రతినిధులు హాజరయ్యారని పేర్కొన్నారు. అవార్డు అందుకున్న అనంతరం మల్లేశం గౌడ్ మాట్లాడుతూ కరోనా సమయంలో స్మశానవాటికలు కూడా మూతపడిన పరిస్థితుల్లో దిక్కుతోచని కుటుంబాలకు అండగా నిలబడి మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు నిర్వహించానని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సర్పంచ్‌గా తనకు ఉన్న అవకాశాన్ని గ్రామంలోని మహిళలు, తెలంగాణ ఉద్యమకారులు, యువకులతో జెండా ఆవిష్కరింపజేసి వారిని ప్రోత్సహించినట్లు తెలిపారు. బీసీ సంఘాల అభ్యున్నతికి చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు బహుజన సాహిత్య అకాడమీ చైర్మన్ నల్లా రాధాకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ జి. విష్ణువర్ధన్ సహా ఆరు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరంతరం సేవలు చేసి ప్రజల మన్నలను పొందాలి

- రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి
- వైరా మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ కట్ల సంతోష్‌ను ఘనంగా సన్మానించిన ఎంపీ రేణుకా చౌదరి



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వైరా మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ కట్ల సంతోష్ నిరంతరం సేవలు చేసి ప్రజల మన్నలను పొందాలని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. మార్చి 16న ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కట్ల సంతోష్ ను రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కట్ల సంతోష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి మాట్లాడుతూ... ప్రజలు మీ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రజల కోసం నిరంతరం సేవ చేసి ప్రజల మన్నలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్లు, అభిమానులు, బంధువులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో గారడి చేసి ప్రజానీకానీ మోసం చేసింది








## - 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ 1000 రోజులు దాటిన అమలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో ఉంది.

## - ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేసిన కరీంనగర్ బిజెపి జోన్ నేతలు...

**కరీంనగర్,మార్చి16(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ లతో గారడి చేసి ప్రజానీకానీ మోసం చేసిందని, 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ 1000 రోజులు దాటిన అమలు చేయలేని దుస్థితిలో ఉందని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై కరీంనగర్ బిజెపి జోన్ నేతలు మండిపడ్డారు. 6 గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గ్యారంటీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిర్వహిస్తూ సోమవారం రోజున కరీంనగర్ బిజెపి ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్, సెంట్రల్ జోన్ ల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి , కరీంనగర్ ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, తణుకు సాయి కృష్ణ, పాదం శివరాజ్, బండారి గాయత్రి , అవదుర్తి శ్రీనివాస్ లు మాట్లాడుతూరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు , 420 హామీలు ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల అందిస్తామన్న రూ.2500 , రూ.500 కు గ్యాస్ సిలిండర్ లను అటకెక్కించిందన్నారు. రైతు భరోసా కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు రుణమాఫీ నీ సక్రమంగా అమలు చేయలేకపోయిందన్నారు . యువ వికాసాన్ని గాలికి వదిలేసిందన్నారు. చేయూతనిస్తామని పెన్షన్లకు చేయిచ్చిదన్నారు .ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలకు 5 లక్షల రూపాయలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గదాల స్థలాల అంశాలకు మంగళం పాడిందన్నారు. గృహజ్యోతి పథకాన్ని తూతూ మంత్రంగా అమలుచేసి చేతులు దులుపుకుందన్నారు. రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీ ల విషయంలో ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేస్తుందని వారు మండి పడ్డారు. ఈప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారంటీల ను వెంటనే అమలు చేయాలని లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో తీవ్ర మైన ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. బీజేపీ సీనియర్ నాయకులు గుజ్జా శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు బండా రమణ రెడ్డి, ఒంటెల సత్యనారాయణ రెడ్డి , సోమిడి వేణు, మేకల వెంకటేష్ , మాసం గణేష్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు వరాల జ్యోతి, బండి ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాంపల్లి శ్రీనివాస్, దేవసాని సత్యం, పొన్నం మొండయ్య, పెద్దపల్లి జితేందర్, రాగి సత్యనారాయణ, కదర్ల విమల్ కుమార్, అన్నాజీ వినీత్ కుమార్, ఉప్పరపల్లి శ్రీనివాస్, మంగళ రవిగోపాల్, దెయ్యాల మల్లేశం, విష్ణు ప్రసాద్ రావు, కేశవ రెడ్డి, పాశం తిరుపతి, పరుశురాములు పాల్గొన్నారు.

# కుంగ్ ఫులో సత్తా చాటిన మాగ్నెట్ పాఠశాల విద్యార్థులు

- న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీలో మాస్టర్ అహ్మద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు
- రతన్ టాటా నేషనల్ లెవెల్ కుంఫు పోటీల్లో ఉత్తమ ప్రతిభ

**షాద్ నగర్, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** షాద్ నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ కుంగ్ ఫు పోటీలలో షాద్ నగర్ లోని మ్యాగ్నెట్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న రాహుల్, విశ్వదీప్ సాగర్ తదితర విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా రాహుల్ ఫైట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీ నీ కైవాసం చేసుకోవడం తన విన్యాసులతో అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా విశ్వదీప్ సాగర్ తదితర విద్యార్థులు తమ విన్యాసాలను ప్రదర్శించి మెడల్స్ సర్టిఫికెట్లను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కనబరిచిన ప్రతిభ పట్ల వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ విద్యార్థుల పట్ల చూపిస్తున్న శ్రద్ధకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్

## ఆస్కార్‌లు పండించిన మూవీ -ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం






కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్హాన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి? స్వార్థం తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.

# రంజాన్ సందర్భంగా మత సామరస్యానికి నిదర్శనం: ముస్లింలకు ఖర్జూరాలు అందించిన హిందూ సోదరుడు



**పెద్దపల్లి మార్చి 16 (పిసిడబ్ల్యూన్యూస్):** పవిత్రమైన రంజాన్ మాసంలో మత సామరస్యానికి నిదర్శనంగా ఒక మంచి సంఘటన చోటుచేసుకుంది. ఒక హిందూ సోదరుడు ముస్లిం సహోదరులు ఉపవాస విరమణ (ఇఫ్తార్) చేసుకునేందుకు ఖర్జూరాలు (ఖజూరా) అందించి అందరి ప్రశంసలు అందుకున్నాడు.రంజాన్ నెలలో ముస్లింలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసం పాటించి, సూర్యాస్తమయం తర్వాత ఇఫ్తార్ సమయంలో ఖర్జూరాలతో ఉపవాసాన్ని విరమించడం సంప్రదాయం. ఈ నేపథ్యంలో హిందూ సోదరుడు స్వచ్ఛందంగా ఖర్జూరాలు పంచడం అక్కడి ప్రజలను ఆనందానికి గురిచేసింది. మత భేదాలను పక్కన పెట్టి ప్రేమ, సోదరభావంతో చేసిన ఈ పని స్థానిక ప్రజలకు మంచి సందేశాన్ని ఇచ్చింది. "మతం వేరు అయినా మనుషులు ఒకటే" అనే భావనను ఈ సంఘటన మరోసారి గుర్తు చేసింది.స్థానికులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, పరస్పర గౌరవం మరియు స్నేహాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు.

# మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- 4 కోట్ల 60 లక్షలతో 228 యూనిట్లు జిల్లాకు కేటాయింపు

**పెద్దపల్లి, మార్చి 16 (పిసిడబ్ల్యూన్యూస్) :** మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు. 2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష రూపాయల విలువ గల 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల రూపాయలు విలువ గల 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 7 లక్షల రూపాయలు విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్ లను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయసు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల) మించి ఉండకుండా ఉండాలని, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) , పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని) దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు . నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు మార్చి 24 లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ https://tgobmms.cgg.gov.in లో నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' టీజర్ విడుదల



తమిళ స్టార్ హీరో సూర్య, యంగ్ డైరెక్టర్ వెంకీ అట్లూరీ కాంబినేషన్ తెరకెక్కుతున్న సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో మమిత బైజు, రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ టీజర్ ను మేకర్స్ విడుదల చేశారు. సార్/వాతి, లక్కీ భాస్కర్ వంటి వరుస విజయాల తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నారు. తమిళ్, తెలుగు ద్విభాషా చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమా జూలైలో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# చిన్న నిర్మాతలతో ఏపీ, తెలంగాణ సీఎంలు చర్చలు జరపాలి : చదలవాడ శ్రీనివాసరావు



తెలుగు చిత్ర పరిశ్రమకు చిన్న నిర్మాతలే వెన్నెముక అని, అయితే ప్రస్తుతం వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న నిర్మాతలను ఆదుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారితో చర్చలు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదు, సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో చదలవాడ మాట్లాడారు.
పరిశ్రమలో ఎక్కువ సినిమాలు తీసేది చిన్న నిర్మాతలేనని, కానీ వారి పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. చిన్న సినిమాలకు ప్రభుత్వ సపోర్ట్ కన్నా ఫిల్మ్ ఛాంబర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ మద్దతు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. పెద్ద చెట్టుకు విత్తనం ఎంత ముఖ్యమో, ఇండస్ట్రీకి చిన్న సినిమా కూడా అంతే ముఖ్యమన్నారు. దాన్ని బతికిస్తేనే పరిశ్రమ పచ్చగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, విజయ్ దేవరకొండ నుంచి దర్శకులు దాసరి నారాయణరావు, రాజమౌళి వరకు అందరూ చిన్న సినిమాలతోనే తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టారని చదలవాడ గుర్తుచేశారు. ప్రస్తుతం సినిమాలు తీయడానికి చాలామంది ఆసక్తితో వస్తున్నా, వాటిని థియేటర్లలో విడుదల చేయడం కష్టంగా మారిందన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో చిన్న సినిమాలకు సబ్సిడీలు ఇచ్చేవారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసి ఒక కమిటీ వేసి, చిన్న నిర్మాతలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని చదలవాడ శ్రీనివాసరావు కోరారు.

# నభా గ్లామర్ టచ్..

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది ప్రముఖ హీరోయిన్ నభా నటేష్. నన్ను దోచుకుందువటే సినిమాతో సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన నభా నటేష్ మొదటి సినిమాతోనే కుర్రాళ్ల ఫేవరెట్ హీరోయిన్ లా మారిపోయింది. తర్వాతి కాలంలో ఒక్కో సినిమాలో అవకాశాన్ని అందుకుంటూ తనకంటూ ఒక ఐడెంటిటీ క్రియేట్ చేసుకోవాలనుకున్న నభా నటేష్ కి పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటించిన ఇస్మార్ట్ శంకర్ మంచి హిట్ అందించింది .ఈ సినిమాతో ఇస్మార్ట్ బ్యూటీగా పేరు దక్కించుకుంది. చివరిగా డార్లింగ్ సినిమాలో నటించిన ఈమె.. 2022 తర్వాత మళ్లీ ఇండస్ట్రీలో కనిపించలేదు.. కారణం యాక్సిడెంట్.. ఈ యాక్సిడెంట్ తర్వాత మళ్లీ కోలుకున్న ఈమె ఇప్పుడు మళ్లీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఏకంగా రెండు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా మారింది. అలా స్వయంభు, నాగబంధం చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. త్వరలో స్వయంభూ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో మరొకవైపు తన గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.. అందులో భాగంగానే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న నభా నటేష్ మరోసారి గ్లామర్ టచ్ తో సోషల్ మీడియాను హీటెక్కించింది.వైట్ అండ్ పింక్ కాంబినేషన్లో ఉన్న శారీ ధరించి తన అందాలతో మిస్మరైజ్ చేసింది. కొంటెగా కవ్విస్తూ తన చూపులతో మాయ చేసింది. విభిన్నమైన ఫోజులతో ఫోటోలను షేర్ చేసిన నభా నటేష్ అందానికి అభిమానులు ముగ్ధులవుతున్నారు. ఈమధ్య కాలంలో తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగానే ఇలా రోజుకొక గ్లామర్ ఫోటో షేర్ చేస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒకవైపు ఇలా గ్లామర్ ఫోటోలు.. మరొకవైపు సినిమా ప్రమోషన్స్ లో భాగంగా సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ వదులుతూ మరింత పాపులారిటీ అందుకుంది.



